04-03-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - రాత్రి మేల్కొని సంపాదన చేయండి, అమృతవేళ లేచే అలవాటు చేసుకోండి"

ప్రశ్న:- జ్ఞానంలోకి రావడంతోనే ఏ నషా ఎక్కుతుంది, ఆ నషాను స్థిరంగా ఉంచుకునే విధి ఏమిటి?

జవాబు:- ఎప్పుడైతే జ్ఞానంలోకి కొత్త-కొత్తగా వస్తారో, అప్పుడు చాలా నషా ఎక్కుతుంది. అదే సమయంలో తమతో తాము అనేక ప్రతిజ్ఞలు కూడా చేసుకుంటారు. ఆ ప్రతిజ్ఞలన్నీ డైరీలో నోట్ చేసుకోండి మళ్ళీ వాటిని రివైజ్ చేసుకుంటూ ఉన్నట్లయితే నషా స్థిరంగా ఉంటుంది. లేదంటే మాయ తుఫానులలోకి వచ్చినట్లయితే నషా ఎగిరిపోతుంది. ఒకవేళ నడుస్తూ-నడుస్తూ ఏదైనా పొరపాటు జరిగినట్లయితే వెంటనే వినిపించి తేలికగా అయిపోండి మళ్ళీ రెండవసారి ఆ పొరపాటు జరగకూడదు, లేదంటే వృద్ధి జరుగుతూ ఉంటుంది.

గీతము:- దుఃఖితులపై దయ చూపించండి మా తల్లి-తండ్రి... (దుఖియో పర్ రహమ్ కరో మా బాప్ హమారే...)

ఓంశాంతి. ఈ పాట చాలా బాగుంది ఎందుకంటే మొత్తం ప్రపంచం అంతా దుఃఖమయంగా ఉంది మరియు స్మృతి కూడా చేస్తూ వచ్చారు, మీరు తల్లి-తండ్రి...మీ కృపతో అపారమైన సుఖం లభిస్తుంది అని. ఈ సమయంలో మొత్తం ప్రపంచమంతా దుఃఖమయంగా ఉంది, అందువలన మళ్ళీ తండ్రిని స్మృతి చేస్తారు, తల్లిని కూడా తప్పకుండా స్మృతి చేస్తారు. ఈ పాట చాలా బాగుంది. మీకు తెలుసు, తల్లిదండ్రుల వద్ద జన్మ తీసుకోవడంతో మాకు ఒక్క సెకండులో వారసత్వం లభిస్తుంది అని. భారత్ లో ఈ గాయనం ఉంది. పిల్లలు ఇప్పుడు సమ్ముఖంలో కూర్చున్నారు. జగదంబ ఉన్నారు - అంటే తప్పకుండా జగత్పిత కూడా ఉంటారు. వారిపైన కూడా తప్పకుండా ఇంకెవరో ఉంటారు ఎందుకంటే ఈ సమయంలో సుఖధామం యొక్క వారసత్వం లభించనున్నది. కనుక సుఖధామాన్ని స్థాపన చేసేటటువంటి తల్లి-తండ్రి కూడా కావాలి. ఎవరైనా తల్లిదండ్రులు షావుకార్లుగా ఉన్నట్లయితే, వారి ఇల్లు కూడా ఫస్ట్ క్లాస్ గా ఉంటుంది. ఎవరైనా తల్లిదండ్రులు పేదవారిగా ఉన్నట్లయితే, వారి ఇల్లు కూడా అలాగే ఉంటుంది. సత్యయుగంలో చూడండి రాధే-కృష్ణులు ఉన్నారు, వారికి మొట్టమొదటి రాజ్యాధికారం లభించింది. రాధే తప్పకుండా ఏదో ఒక రాజు దగ్గర జన్మ తీసుకుంటారు కనుక రాజకుమారి అవుతారు మరియు శ్రీకృష్ణుడు రాజకుమారునిగా అవుతారు, మళ్ళీ వారు వివాహం చేసుకోవాల్సిందే. ఇదైతే ఖచ్చితము. తల్లిదండ్రులు ఇప్పుడు దైవీ రాజధానిని స్థాపన చేస్తున్నారు. దేవీ-దేవతలు సూర్యవంశీ మహారాజా-మహారాణిగా ఉండేవారు. వీరికి ఈ పదవి ఎలా లభించింది అనేది తెలుసు. సీతా-రాములకు చంద్రవంశీ రాజ్యం ఎలా లభించింది? కలియుగం అంతిమంలో ఏదీ లేదు. ఇది చదువు ద్వారా రాజ్యము. ఎలాగైతే ఆ చదువు ద్వారా ఇంజనీరు, బారిష్టరు మొదలైనవారిగా అవుతారు. ఇదైతే చదువు ద్వారా రాజులకే రాజులుగా అవ్వడము. రాజ్య పదవి కోసం రాజయోగాన్ని నేర్పించేది ఒక్క తండ్రి మాత్రమే. రాజ్య పదవి ప్రాప్తి చేసుకోవడానికి పురుషార్థం చేయించేటువంటి యూనివర్సిటీ ఇంకేదీ లేదు. దీని పేరు కూడా ఉంది గీతా పాఠశాల. గీత ద్వారానైతే రాజ్య పదవి లభిస్తుంది. అచ్ఛా, వేదాలు, ఉపనిషత్తుల ద్వారా ఎటువంటి పదవి లభిస్తుంది? రాజయోగాన్ని అయితే భగవంతుడే వచ్చి నేర్పిస్తారు. ఎంత సహజమైన విషయము. నిన్నటి విషయమే. తప్పకుండా లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉండేది. క్రైస్టుకు 3 వేల సంవత్సరాల క్రితం దేవతల రాజ్యం ఉండేదని పాడుతారు కూడా. వారికి ఏ విధంగా లభించింది? తప్పకుండా భగవంతుడు వినాశనం కన్నా ముందు చదివించారు. దాని తర్వాతే వినాశనం జరిగి ఉంటుంది. మళ్ళీ రాజయోగం ద్వారా సత్యయుగంలో రాజ్య పదవిని పొందారు. ఇది సంగమము. ఈ సమయంలోనే సెకండులో సూర్యవంశీ, చంద్రవంశీ రాజ్యం ప్రాప్తించగలదు, వచ్చి అర్థం చేసుకోండి అని మీరు రాయవచ్చు. చిత్రాలపై మీరు మంచి రీతిలో అర్థం చేయించగలరు. అర్థం చేయించేవారు తెలివైనవారిగా ఉండాలి. బ్రహ్మాకుమార-కుమారీలు శివునికి మనవలు మరియు మనవరాళ్ళు అయినట్లు. కానీ తండ్రి అంటారు, నన్ను కోటిలో కొందరు మాత్రమే గుర్తిస్తారు మరియు నా నుండి వారసత్వాన్ని తీసుకుంటారు. సెకండులో జీవన్ముక్తిని పొందుతారు. మళ్ళీ జీవన్ముక్తిలో ఉన్నత పదవిని ప్రాప్తి చేసుకోవడానికి పురుషార్థం చేయాలి. ఇవన్నీ అర్థం చేయించడానికి ఈ మేళాలు, ప్రదర్శనీలు వెలువడ్డాయి. ఆలోచనలు నడుస్తూ ఉంటాయి. కొత్త-కొత్త పాయింట్లు వెలువడుతాయి. దిన ప్రతి దినం చిత్రాలు మొదలైనవి సహజంగా వెలువడుతూ ఉంటాయి మరియు అన్నీ డ్రామానుసారంగానే వెలువడుతాయి. కల్పక్రితం ఏ యాక్ట్ అయితే జరిగిందో, అదే జరుగుతుంది. ఈ ప్రదర్శనీ 5 వేల సంవత్సరాల తర్వాత మళ్ళీ ఇదే సమయంలో వెలువడింది, మళ్ళీ కల్పం తర్వాత వెలువడుతుంది అని ఈ విధంగా ఎవ్వరూ రాయలేరు. కల్పంలో ఒక్కసారే సంగమంలో ఈ ప్రదర్శనీ వెలువడుతుంది అనగా 5 వేల సంవత్సరాల తర్వాత పరమపిత పరమాత్మ ద్వారా

ఒక్క సెకండులో జీవన్ముక్తి పదవిని పొందడానికి లేదా అర్థం చేయించడానికి మేము ఈ ప్రదర్శినీని జరుపుతాము. ఇవన్నీ దేశ-దేశాంతరాలలోకి వెళ్తాయి. కొత్త-కొత్త పాయింట్లు బాబా అర్థం చేయిస్తూ ఉంటారు. కలపడము, సరిచేయడము జరుగుతుంది. వారు రామాయణం మొదలైనవి అచ్చు వేయిస్తే మళ్ళీ మళ్ళీ అవే అచ్చు వేయిస్తారు అందుకే మనల్ని - ఇంతకుముందు మీరు ఏం రాసేవారు, ఇప్పుడు ఏం రాస్తున్నారు అని అడుగుతారు. నేను మీకు రోజు కొత్త విషయాలను వినిపిస్తాను అని బాబా అంటారు. అన్నీ ఒకేసారి వినిపించను. యుద్ధ మైదానంలో గీతను వినిపించారు అని వారు రాసారు. 18 అధ్యాయాల గీతను తయారుచేసారు, ఎవరైతే సంస్కృతంలో తెలివైనవారిగా ఉంటారో, వారు అర్ధగంటలో శ్లోకాలన్నీ కంఠస్థం చేస్తారు. ముఖ్యమైనది గీతయే. ఇకపోతే, భాగవతంలోనైతే కథలు ఉంటాయి. గీతను సంస్కృతంలో తయారుచేసారు. చిన్న గీతను సంస్కృతంలో తయారుచేసారు. జ్ఞానసాగరుడైన బాబా ఎంత జ్ఞానాన్ని వినిపిస్తారంటే, సాగరాన్ని సిరాగా చేసినా... అడవిని కలముగా చేసినా, మొత్తం పృథ్విని కాగితంగా చేసినా కూడా పూర్తి కాదు. వారైతే 18 అధ్యాయాలలో పూర్తి చేసారు. కానీ ఆ విధంగా లేనే లేదు. సంస్కృతం మాటే లేదు. హిందీ భాష నడుస్తుంది. భాషలైతే చాలా ఉన్నాయి. అన్ని భాషలు ఒక్కరే నేర్చుకోలేరు. ప్రయత్నించి 5-6 భాషలు ఎవరైనా నేర్చుకుంటే వారికి కూడా చాలా గౌరవం ఉంటుంది. ఇప్పుడు భగవంతుడు ఏమైనా అన్ని భాషలలోను అర్థం చేయిస్తారా. వారైతే హిందీలోనే అర్థం చేయిస్తారు. ఎలాగైతే హిందీ అందరికీ కొద్ది కొద్దిగా వచ్చో, అలాగే ఇంగ్లీష్ కూడా కొద్దిగా కొద్దిగా వచ్చు. పిల్లలైన మీకు బాబా హిందీలో అర్థం చేయిస్తారు. భగవంతుడు వచ్చి భక్తులకు భక్తి యొక్క ఫలాన్ని ఇస్తారు. భక్తులైతే అనేకమంది ఉన్నారు. భగవంతుడు ఒక్కరే. పతిత-పావన రండి అని అంటారు కూడా. భగవంతుడా రండి, అని అనైతే అనరు. అందరికీ తండ్రి ఒక్కరే. అందరికీ గాడ్ ఫాదర్ ఒక్కరే. వారే రచయిత. సుఖం కోసమే సృష్టిస్తారు. తండ్రి పిల్లలను సుఖం కోసమే కోరుకుంటారు. గాడ్ ఫాదర్ స్వర్గాన్ని రచిస్తారు మరియు ఎవరినైతే స్వర్గానికి యజమానులుగా తయారుచేస్తారో, వారిని గాడ్ గాడెస్ అని అంటారు కానీ అందరినీ అనరు, ఇవి చాలా గుప్తమైన విషయాలు. గాడ్ ఫాదర్ ఏడమ్ ఈవ్ ద్వారా సృష్టిని ఎలా రచిస్తారు. గాడ్ వేరుగా ఉన్నారు. ఇది నెమ్మది-నెమ్మదిగా అర్థం చేసుకుంటారు. వృక్షం వృద్ధి చెందుతూ ఉంటుంది. భారత్ కే ముక్తి-జీవన్ముక్తి లభిస్తుంది. భారత్ సుఖధామంగా అవుతుంది. మొదట భారత్ యే ప్రాచీన ఖండంగా ఉండేది, అక్కడ దేవీ-దేవతల రాజ్యం ఉండేది, ఆ తర్వాత ఇస్లామ్, బౌద్ధ ఖండాలు స్థాపన అయ్యాయి. పూర్తిగా సహజమైన విషయము. ఏ సమయంలో ఎవరి అంటు కట్టుబడాలో, వారిదే కట్టబడుతుంది.

చూడండి, ఎలాంటి-ఎలాంటి ఉత్తరాలు రాస్తారో - బాబా, మేము నాలుగు రోజుల పిల్లలము, మేము మిమ్మల్ని గుర్తించాము. కొందరు ఎన్ని సంవత్సరాల నుండి వస్తూ ఉంటారు కానీ ఎప్పుడూ ఉత్తరం కూడా రాయరు. కొందరైతే వెంటనే ఉత్తరం రాస్తారు. మున్ముందు మాయ తుఫాన్లు చాలా వస్తాయి. తుఫానుల వలన పాత ఆకులు కూడా రాలిపోతాయి. కొత్తవారికి మొట్టమొదట సంతోషం యొక్క పాదరసం చాలా ఎక్కుతుంది. బాబా, మేము మీ వారిగా అయ్యే ఉంటాము, కానీ మాయ తక్కువైనదేమీ కాదు. ప్రతిజ్ఞ చేసినప్పుడు మేము ఏ-ఏ ప్రతిజ్ఞలు చేసాము అని డైరీలో నోట్ చేసి పెట్టుకోండి. కొందరైతే ప్రతిజ్ఞ చేసి మళ్ళీ ఎప్పుడూ డైరీని చూడను కూడా చూడరు, దీని వలన లాభమేముంది. మన తర్వాత వచ్చేవారు చదువుతారని కాదు. ఇక్కడైతే మనవలు-మనవరాళ్ళు మొదలైనవారు ఎవ్వరూ ఉండేది లేదు. ఎవ్వరు ఎంత తీసుకున్నారో, అంత తీసుకున్నట్లు, చదువుకోకపోతే కచ్చాగానే ఉండిపోతారు. చిన్న పొరపాటు చేసి తర్వాత చెప్పకపోయినట్లయితే, పొరపాటు వృద్ధి చెందుతూ ఉంటుంది. ఒక కథ కూడా ఉంది, నీవు నాకు ముందే ఎందుకు వినిపించలేదు అని తల్లి చెవి పట్టుకున్నాడు. ముందే వినిపించినట్లయితే నాకు జైలు శిక్ష లభించేది కాదు. ఇవన్నీ ఉదాహరణలు. ఎప్పుడూ దొంగతనం చేయకూడదు, లేదంటే అలవాటు అయిపోతుంది మరియు ధర్మరాజు దగ్గర చాలా శిక్షలు తినవలసి ఉంటుంది. ఇప్పుడు తండ్రి దగ్గర ఎంత వారసత్వం తీసుకోవాలో, అంత తీసుకోండి. విశ్వ రాజ్యాధికారం తండ్రి ఇస్తున్నారు, ఇంకేం ఇవ్వాలి? ఇంకా ఏం మిగిలింది? మనది బెగ్గరీ (నిరుపేద) జీవితము. దీనిలో దేహీ-అభిమానిగా ఉండాలి. మనం దేహ సహితంగా మొత్తం ప్రపంచాన్ని మర్చిపోతాము. లోభం పెట్టుకోకూడదు. ఏది లభించిందో అది మంచిది. అడగడం కన్నా మరణించడం మేలు అని అంటారు. శివబాబా యొక్క భండారము నుండి అన్నీ లభిస్తాయి. అమృతవేళ తమకు తాము లేచే అలవాటు చేసుకోవాలి. రాత్రి మేల్కొని సంపాదన చేసుకోండి. బాబా అనుభవం కల ఈ తనువును తీసుకున్నారు. అవి కూడా రత్నాలు, ఇవి కూడా జ్ఞాన రత్నాలు. ఈ రోజులలో అసత్యమైన వజ్రాలు కూడా ఎలాంటివి వెలువడ్డాయో, ఇక అడగకండి, చిత్రాల పైన అర్థం చేయించడం చాలా సహజము. వచ్చి సెకండులో తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోండి. పైన బాబా ఉన్నారు, వీరు బ్రహ్మాకుమార-కుమారీలు. ఎప్పటి నుండైతే బాబాకు చెందినవారిగా అయ్యామో, అప్పటి నుండి జీవన్ముక్తి యొక్క వారసత్వం ఉండనే ఉంది. ఇకపోతే, ఉన్నత పదవిని పొందడానికి పురుషార్థం చేస్తాము. పరమపిత పరమాత్మ బ్రహ్మ

ద్వారా మనుష్య సృష్టిని రచిస్తారు. బంధనంలో ఉన్నవారు అంటారు, బాబా, మేము కేవలం మిమ్మల్నే స్మృతి చేస్తాము. మేము కలుసుకోకపోయినా కానీ వారసత్వం అయితే తప్పకుండా తీసుకుంటాము. ఎంత ఆశ్చర్యము. అనేకమంది పిల్లలు ఉన్నారు. ఎప్పుడైతే ప్రభావం వెలువడుతూ ఉంటుందో, అప్పుడు బంధనంలో ఉన్నవారు కూడా విముక్తులవుతూ ఉంటారు. చాలా మంది పతికి కూడా గురువుగా అయిపోతారు. ఎంతమంది స్త్రీలు పతికి గురువుగా అయ్యారు - వారి లిస్ట్ తీస్తాము. మళ్ళీ పతి కూడా రాయాలి, ఈమె నాకు జ్ఞానాన్ని ఇచ్చారు కనుక ఈమె నాకు గురువు. స్త్రీ నాకు గురువు అని పురుషులు తప్పకుండా అంటారు. ఈ విషయం ఎవ్వరైనా ఒప్పుకుంటారా, మాత గురువు లేకుండా ఎవ్వరి ఉద్ధరణ జరగజాలదు. కలశం జగత్ మాతకు లభిస్తుంది అంటే జగత్ మాతయే గురువు అయినట్లు కదా. ఈ రోజుల్లో స్త్రీలకు చాలా గౌరవం ఇస్తారు. మాత గురువు లేకుండా ముక్తి-జీవన్ముక్తి లభించజాలదు అని బాబా కూడా అంటారు. కనుక ఎప్పుడైతే మాత ద్వారా దత్తత తీసుకోబడతారో, అప్పుడు జీవన్ముక్తి లభిస్తుంది. మాతను గురువుగా భావించాలి. పిల్లలకు తమ అహంకారం ఉండరాదు. మాతలకు పదవిని ఇవ్వాలి. ఫాలో చేయాలి, దేహాభిమానం ఉండరాదు. స్వయాన్ని నిరహంకారులుగా భావించాలి. తండ్రి కూడా స్వయాన్ని నిరహంకారిగా భావిస్తారు. ఎలాగైతే హాస్పిటల్ మరియు యూనివర్శిటీ అని రాస్తారో, అలాగే నేను నిరాకారుడను మరియు సాకారుడను అని మీరు అంటారు. ఈ విషయాలన్నీ అర్థం చేయించడానికి ఇవ్వడం జరుగుతుంది. అందరిలో ఒకే విధమైన ధారణ జరగదు. పురుషార్థం చేసి ధారణ చేయాలి మరియు చేయించాలి. విన్నారు మరియు వినిపించారు, అనుకున్న వెంటనే దానము చేస్తే అందులో మాహా పుణ్యము దాగి ఉంటుంది. ధనం దానం చేయకుంటే షావుకార్లుగా ఎలా అవుతారు.

మీరు అందరికన్నా పెద్ద లోభులు. మొత్తం విశ్వానికి యజమానిగా అవ్వడానికి ఎంత పెద్ద కోరిక ఉంది. ప్రతి ఒక్కరినీ సదా సుఖమయంగా, సదా శాంతిమయంగా చేయాలి. మనుష్యమాత్రులను కలియుగీ భ్రష్టాచారుల నుండి సత్యయుగీ శ్రేష్ఠాచారులుగా చేయాలి. భారత్ లో దేవతలు ఉండేవారు, ఇప్పుడు లేరు. మళ్ళీ తప్పకుండా దేవతలు ఉంటారు, దాన్ని స్వర్గము అని అంటారు. ప్యారడైజ్ అన్న పదం చాలా బాగుంది. స్వర్గానికి యజమానిగా అవ్వడానికి మనం పురుషార్థం చేస్తున్నాము. ఒక్క తండ్రిని తప్ప మిగిలినవన్నీ మర్చిపోవాలి. అందరిపట్ల మోహం తొలగిపోవాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే సేవాధారీ పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ నిరుపేద జీవితంలో పూర్తి-పూర్తి దేహీ-అభిమానిగా అవ్వాలి. ఏ వస్తువుపైన ఎక్కువ లోభం పెట్టుకోరాదు, ఏది లభించిందో అది మంచిది. అడగడం కన్నా మరణించడం మేలు.

2. తమ అహంకారాన్ని చూపించకుండా మాతలకు పదవిని ఇవ్వాలి. తండ్రి సమానంగా నిరాకారి-నిరహంకారులుగా అవ్వాలి. జ్ఞాన ధనాన్ని దానం చేయాలి.

వరదానము:- నాలుగు సబ్జెక్టులను తమ స్వరూపంలోకి తీసుకొచ్చే విశ్వ కళ్యాణకారీ భవ

చదువులో ఏవైతే నాలుగు సబ్జెక్టులు ఉన్నాయో, వాటన్నింటికి పరస్పరంలో సంబంధం ఉంది. ఎవరైతే జ్ఞానయుక్త ఆత్మలుగా ఉంటారో, వారు తప్పకుండా యోగయుక్త ఆత్మలుగా కూడా ఉంటారు మరియు ఎవరైతే జ్ఞాన యోగాలను తమ నేచర్ గా చేసుకున్నారో వారి కర్మలు న్యాచురల్ గా యుక్తియుక్తంగా లేక శ్రేష్ఠంగా ఉంటాయి. స్వభావ సంస్కారాలు ధారణా స్వరూపంగా ఉంటాయి. ఎవరి వద్దనైతే ఈ మూడు సబ్జెక్టుల అనుభూతుల యొక్క ఖజానా ఉంటుందో, వారు మాస్టర్ దాత అనగా సేవాధారులుగా స్వతహాగానే అవుతారు. ఎవరైతే ఈ నాలుగు సబ్జెక్టులలో నంబరువన్ అవుతారో, వారినే విశ్వ కళ్యాణకారులు అని అంటారు.

స్లోగన్:- మాయ భయంకరమైన రూపం యొక్క ఆటను సాక్షీగా అయి చూసినట్లయితే నిర్భయంగా ఉంటారు.

జ్ఞానాన్ని అనుభూతిలోకి తీసుకువచ్చినప్పుడు కలిగే సుఖమే శాంతి అనగా నిర్వికల్పంగా అవ్వడము. లోపలికి వెళ్తే శాంతి స్వరూపంగా అవుతారు. ఈ అవినాశీ జ్ఞానంతో సంపూర్ణ శాంతి స్థానానికి చేరుకుంటారు. శాంతి అనగా యోగనిష్ఠ అవస్థను ధారణ చేస్తే యోగం యొక్క చాలా తేజము (లైట్) వెలువడుతుంది. ఎవరైతే రాత్రి-పగలు అటువంటి మధురమైన యోగ అవస్థలో ఉంటారో, వారికి అపారమైన సంతోషం ఉంటుంది. వారి హద్దు యొక్క బంధనాలు అన్నీ తెగిపోయి అనంతమైన, స్థిరమైన సంతోషం ప్రత్యక్షమవుతుంది. అటువంటి అవస్థలో మనసు చాలా తేలికగా ఉంటుంది మరియు సంతోషపు అలలకు అవధులు ఉండవు. దైవీ వత్సలమైన మనము తండ్రి అయిన ఈశ్వరుని ద్వారా ప్రాప్తించుకున్న యోగం యొక్క తాళం చెవి ఇదే. అచ్ఛా - ఓంశాంతి.